కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి విజయవాడ చేరుకున్న పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జైలు నుంచి విడుదలైన అనంతరం మాజీ మంత్రి లికాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీపర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తాడేపల్లి చేరుకున్నారు.రీజనల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుగోవర్ధన్రెడ్డిని పరామర్శించేందుకు.. తాడేపల్లికి విచ్చేశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పలు అంశాల గురించి చర్చించారు.ఇకపై నెల్లూరు జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీమరింత బలోపేతం చేయడమే లక్ష్యంగాపార్టీకార్యక్రమాలు ఉండబోతున్నా యన్న.సంకేతాలను పార్టీ కేడర్ కు వారు పంపారు. ఏది ఏమైనా గోవర్ధన్ రెడ్డి జైలు నుంచి విడుదలవడంతో ఆయన పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూయాక్టివ్ పాలిటిక్స్ నడపనున్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 21, ఆగస్టు -2025 4 పేజీలు

ఒంగోలులో సీపీఐ మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఒంగోలులో ఈనెల 23-25 తేదీలలో జరిగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సిపిఐ కార్యదర్శి అరిగెలసాయి పిలుపు నిచ్చారు. బుధవారం నెల్లూరు లోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 17, 18 తేదీలలో నెల్లూరులో జరిగిన సిపిఐ 26వ జిల్లా మహా సభలలో 44 మందితో నూతన సీపీఐ జిల్లా సమితిని ఎన్నుకొన్నట్లు తెలిపారు. అందులో 14 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గం నుంచి జిల్లా కార్యదర్శిగా అరిగెల సాయిని, సహాయ కార్యదర్శిగా నంది పోగు రమణయ్య, వై మధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహాసభలో చేసిన పలు తీర్మానాలను ఆయన వెల్లడించారు. ముఖ్యంగా నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్యపై తక్షణం పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గంజాయి అమ్మకాలు వచ్చేవిడిగా సాగుతున్నాయని వాటిని అరికట్టేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 32 జిల్లాలలో భాగంగా

2 లో

పరిశ్రమల ఏర్పాటుకు భూములిచ్చిన రైతులకు అండ

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ రైతులకు భరోసా

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు గొప్ప మనసుతో భూములిచ్చిన రైతు కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని కల్పించారు.బుధవారం గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో ఇండోసోల్ సోలార్ పరిశ్రమలో స్థానిక యువతకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, సబ్‌కలెక్టర్‌హిమవంశిముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమలకు భూములిచ్చిన రైతు కుటుంబాల్లోని యువతీ యువకులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించి వారికి తోడుగా %న%ఉన్నామని చెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇండోసోల్, బిపిసిఎల్ కంపెనీల ఏర్పాటుతో పెద్దఎత్తున స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రస్తుతం ఇండోసోల్ కంపెనీలో స్థానికులకు68మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని, ప్రతినెలా కూడా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేలా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడినట్లు చెప్పారు. కేవలం భూములు తీసుకున్న కుటుంబాల వారే కాకుండా ఇతరులకు కూడా వారి అర్హత మేరకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు పొందిన వారందరూ కూడా తమ గ్రామాల్లోని మిగిలిన యువతకు అవగాహన కల్పించి వారంతా కూడా శిక్షణ పొంది ఉద్యోగాలకు వచ్చేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రామాయపట్నం పోర్టు ఆధారంగా అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, దీంతో ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎప్పుడూ తామంతా అండగా నిలుస్తామని ఈ

సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకుసాగుతున్నారన్నారు. సీఎం అపార అనుభవం,దూరదృష్టితో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటుకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. లోకేష్‌బాబు పాదయాత్ర సమయంలో ఇక్కడి ప్రజలు పనులు లేక దూరప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్న విషయాన్ని,ఈ ప్రాంత ప్రజల కష్టాలు స్వయంగా గమనించిజిల్లాను పారిశ్రామిక హబ్‌గా మారుస్తామని ఆనాడే హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు సారథ్యంలో ఈ ప్రాంత రూపురేఖలు సమూలంగా మారి

2 లో

జైలు నుంచి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి విడుదల..జైలు వద్ద అనుచరుల హల్‌చల్

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. 86 రోజుల రిమాండ్ తర్వాత బయటికొచ్చారు. ఈసందర్భంగా జైలు నిబంధనలను కాకాణి, ఆయన అనుచరులు ఉల్లంఘించారు. జైలు ప్రాంగణంలో కాకాణి అనుచరులు హల్‌చల్ చేశారు. మీడియా ముందు మాట్లాడకూడదన్న నిబంధనలను ఉల్లంఘించారు. కూటమి ప్రభుత్వం, తెదేపా నేతలపై విమర్శలు గుప్పించారు.

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు సెంట్రల్ జైలు నుంచిమాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బుధవారం విడుదల య్యారు.ఈ సందర్భంగా జైలు వద్దవైఎస్‌ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఎమ్మెల్సీమేరిగ మురళీధర్, రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్ చార్జ్ కిలివేటి సంజీవయ్య ,మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ లతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు.. గోవర్ధన్ రెడ్డికి స్వాగతంపలికారు.కూటమి ప్రభుత్వం గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసుల్లోనివారికి న్యాయమే గెలిచిందనిపార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.తమ అభిమాన నాయకుడు గోవర్ధన్ రెడ్డి తోకరచాలనం చేసేందుకుదారి పొడువునా వేలాదిమంది కార్యకర్తలు పోటీపడ్డారు.వేలాదిగా తరలివచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలవైతాకిడితోబుజ బుజ్జ నెల్లూరు జాతీయ రహదారికిక్కిరిసిపోయింది.కాకాణి గోవర్ధన్ రెడ్డి కి అడుగడుగునా.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు జననీరాజనం పలికారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూనాకున్న ఆస్తి ప్రజలు అభిమానం జిల్లా కేంద్ర కారాగారంలో అందరూ వైసీపీ వారే..జైలు అంటే భయపడాల్సిన అవసరం లేదు, చంద్రబాబు నాయుడు దయవల్ల జైల్లో వైసిపి వారితో ఎక్కువ సమయం గడిపే అవకాశం వచ్చిందిహైకోర్టు బెయిలు మంజూరు చేసిన తర్వాతా కూడా ఉద్దేశపూర్వకంగానే విడుదల ఆలస్యం చేశారు.నాకోసం నిన్న సాయంత్రం ప్రజలు వచ్చారు.ఈరోజు ఉదయం కూడా వచ్చారు ప్రజల అభిమానం మర్చిపోలేనిదినెల్లూరు జిల్లా లో రెండు సార్లుఎం ఎల్ ఏ గా మంత్రిగా పని చేసిన వ్యక్తినీ 86రోజులు జైల్లో ఉంచడం చరిత్రలో ఇదే మొదటిసారి6 కేసులు సోషల్ మీడియా కేసులు పెట్టారు ఓట్లు వేస్తే లిక్కర్ ఇస్తా అని నేనుచెప్పానని హాస్యాస్పదంగా లిక్కర్ కేసులను నమోదు చేశారు.జైల్లో వేసినంత మాత్రాన మనోధైర్యం కోల్పోలేదు నేను ఆరోగ్యంగానే ఉన్న మానసికంగా ధైర్యంగా ఉన్న,సోమిరెడ్డి సోమిరెడ్డి కొడుకు చేసే తప్పులను కచ్చితంగా ఎత్తిచూపుతాను. కూటమి ప్రభుత్వం ఇన్ని రకాల కేసులు పెట్టిన భయపడేది లేదని రానున్న భవిష్యత్తులో ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరింత ఉధృతంగా పోరాటం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

భూములిచ్చిన రైతులకు అండ

(మొదటి పేజీ తరువాయి)

కాకినాడ, విశాఖపట్టణం పోర్టుల తరహాలో రామాయపట్నం పోర్టు ప్రాంతం అభివృద్ధి చెందనున్నట్లు చెప్పారు. త్వరలోనే కందుకూరును ప్రకాశం జిల్లాలో చేర్చేందుకు సీఎం హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. వేలకోట్లతో చేవూరులో ఇండోసోల్ కంపెనీ పెట్టిన ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కంపెనీ ఏర్పాటుకు భూములిచ్చిన రైతులకు ఈ నియోజకవర్గ ప్రజలు జీవితాంతం రుణపడి వుంటారన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు పెద్దఎత్తున ఈ కంపెనీలో కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పరిశ్రమలు రావడం శుభపరిణామని, ఈ మెట్టప్రాంత యువత బంగారు భవిష్యత్‌కు భద్రతతో కూడిన ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే చెప్పారు.కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి మాట్లాడుతూ ఏ దేశంలో చూసినా పోర్టు ఆధారిత పరిశ్రమలు ఉన్నచోటే అభివృద్ధి జరిగిందని చెప్పారు. మనదేశంలో కూడా ముంబయి, చెన్నై వంటి మహానగరాల అభివృద్ధికి ప్రధాన కారణం అక్కడ ఉన్న పోర్టులేనని చెప్పారు. మన ప్రాంతం కూడా భవిష్యత్‌లో మంచి అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. మన కుటుంబానికి, మన ఊరికి దగ్గరగా వుంటూ పనిచేసే గొప్ప అవకాశాన్ని స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి:

స్థానిక యువతీ యువకులు ఉద్యోగాల కోసం తమ దరఖాస్తులను కంపెనీ కార్యాలయంలో గానీ, కంపెనీ ఈమెయిల్‌కు గానీ పంపాలని కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు సూచించారు. అభ్యర్థుల అర్హతల మేరకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు కూడా నాలుగు గంటలు వృత్తి నైపుణ్యం పై శిక్షణ ఇస్తామని ఇండో సోల్ కంపెనీ స్కిల్ డెవలప్మెంట్ అధికారి భారతి తెలిపారు. కంపెనీ కార్పొరేట్ ప్రొఫైల్ ను కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా చేవూరు,రావూరు,కరేడు, ఏలూరుపాడు గ్రామాల యువతకు ఉద్యోగ నియామాక పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఇండోసోల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె బాలచందర్ కృష్ణన్, బైరెడ్డి రంగారెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అధికారి అబ్దుల్ ఖయ్యూం, కంపెనీ వివిధ భాగాల ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, స్థానిక గ్రామాల యువతీయువకులు, రైతులు పాల్గొన్నారు.

ఒంగోలులో సీపీఐ మహాసభలను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సర్వేపల్లి నియోజకవర్గం గూడూరు జిల్లాలోకి వెళ్లడం వలన నెల్లూరు జిల్లా పూర్తిగా పారిశ్రామి తెలంగాణ నుంచి కలువరకైపోతున్నది కనుక నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి నియోజకవర్గం ను కొనసాగించాలని తీర్మానం చేశారు అలాగే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు తీసుకువచ్చిన చట్టాలు కేవలం కాగితాలకే పరిమితమైనయని వాటిని పటిష్టంగా అమలుపరిచేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసులలో కొంతమంది పై అధికారులు మహిళలను లైంగికంగా వేధించటాని ఈ మహాసభ తీవ్రంగా ఖండించింది. నెల్లూరు నగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదని దానిని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అన్ని నియోజకవర్గాలలో వాటిని మరింత పటిష్టపరిచి ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని సాయి అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన నంది పోగు రమణయ్య మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ తనపై పెట్టిన ఈ బాధ్యత ద్వారా పార్టీనిమరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి మాలకొండయ్య, కే వినోదమ్మ, ఎస్కే మస్తాన్ ఎస్.కె మున్న, పి శంకర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభం

విశాలాంధ్ర-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరము నకు గాను అడ్మిషన్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల ప్రకారం 20 నుండి ప్రారంభమయ్యాయి. కావున బి.ఎస్.సి మ్యాథమెటిక్స్, బొటని, డైరీ సైన్స్, కంప్యూటర్ సైన్స్, బి.వోకేషనల్ ఆక్వా కల్చర్, బి.ఎ పొలిటికల్ సైన్స్ మరియు బి.కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులలో చేరే విద్యార్థులు తమ సర్టిఫికెట్స్‌తో కళాశాలకు హాజరుకావలెను. అడ్మిషన్స్ అఖరితేది 26/08/2025. వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.సుబ్రహ్మణ్యం నాయుడు (9247853495)ను సంప్రదించవలెను.

లక్షల సంఖ్యలో దివ్యాంగులకు పించన్ రద్దుచేస్తూ నోటీసులు ఇవ్వడంగర్హనీయం

విశాలాంధ్ర-కావలి :లక్షల సంఖ్యలో దివ్యాంగులకు పింఛన్ రద్దుచేస్తూ నోటీసులు ఇవ్వడం గర్హనీయం. వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని రద్దుచేయ బడిన వారికి పింఛన్లు పునరుద్ధరించాలి. కావలి ఉమెన్ ఫోర్స్ సెప్టెంబర్ 1 వ తేదీ నుండి దివ్యాంగ పింఛన్ లబ్ధిదారులకు వైకల్యం శాతాన్ని తక్కువగా చూపి పింఛన్లు రద్దు అయి నాయని నోటీసులు ఇవ్వడం. పింఛన్ పైనే ఆధారపడి బతుకుతున్న లక్షల మంది దివ్యాంగులకు అశనిపాతమై, గుండెలు ఆగి చనిపోతున్నారు ! గతంలో 80% పైగా వైకల్యం చూపి పెన్షన్ పొందడానికి అర్హులు అని సర్టిఫై చేసిన ' సదరన్ క్యాంపులోని ' డాక్టర్లు అదే వ్యక్తికి కొత్త సర్వేలో 40 % మాత్రమే వైకల్యం ఉన్నట్లు నిర్ధారించడం అన్యాయం వేలకోట్ల రూపాయలు ఎన్నెన్నో ప్రభుత్వ ఖర్చులు అవుతుంటే .దివ్యాంగుల పింఛన్లపై కొత్త వీ దించడం దుర్మార్గం ఒకే వ్యక్తికి ఒక్కోసారి సర్వే లో ఒక్కోరకంగా వైకల్యం శాతం ఎందుకుంటుంది ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, గతంలో ఇచ్చిన అర్హతానుబట్టే పింఛన్లు పునరుద్ధరించి దివ్యాంగులకు న్యాయం చేయాలి.ఈ కార్యక్రమంలో సి. శారద, ఫాతిమా , సుజాత , లావణ్య, నూర్జహాన్, సుహాసిని, పార్వతీశంకర్, కామాక్షి, మనోజ తదితరలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డిని అంతమొందించడానికే రెక్కీ?

- అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్‌ల వినియోగం తప్పు కాదా?
- అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పై హత్యాయత్నం
- దళితులను పావుగా వాడుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి
- హత్యాయత్నానికి పూనుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని అరెస్ట్ చేయాలి
- విలేఖరుల సమావేశంలో కూటమి నేతలు డిమాండ్

విశాలాంధ్ర-కావలి : అన్నవరం క్వారీ వద్ద మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు రెక్కీ నిర్వహించింది కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని అంతమొందించడానికేనని తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు తెలిపారు. బుధవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నవరంలోని క్వారీ వద్దకు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి వస్తున్నారన్న సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి వారి అనుచరులను, ఇంటి మనుషులను, రౌడీ షీటర్ లను పురమాయించి డ్రోన్ల సాయంతో వెతకడం ప్రారంభించారని అన్నారు. ఎమ్మెల్యే ఎక్కడున్నాడో తెలిస్తే దాడి చేయడానికి సులభం అవుతుందని డ్రోన్లను వాడటం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సిబ్బంది డ్రోన్లను కనిపెట్టి వారిని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. వారిని అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, పోలీసులకు కొందరు దొరకగా, మరికొందరు పారిపోవడం జరిగిందన్నారు. మైనింగ్ తవ్వకాలను తెలుసుకోవడానికి డ్రోన్ వినియోగించామని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదమన్నారు. అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్ల వినియోగం తప్పు కాదా? అని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు, దోపిడీ తప్ప మరేమి లేదన్నారు. ఎన్టిఆర్ విగ్రహం కూల్చి వేత నుండి అమృత్ పైలాన్ విధ్వంసం వరకు అన్నీ కూల్చివేతలేనన్నారు. గ్రావెల్, ఇసుక దోపిడీ తప్ప గతంలో అభివృద్ధి లేదన్నారు. గంజాయి వనంగా కావలి ని మార్చేశారని అన్నారు. ప్రస్తుతం ఏడాది లోనే ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ఆయనపై హత్యాయత్నానికి ఒడిగట్టారని అన్నారు. దళితులను మాజీ ఎమ్మెల్యే పావుగా వాడుకుంటున్నారని, దళితులను కేసుల్లో ఇరికిస్తూ ఆయన మాత్రం హాయిగా నిద్రిస్తున్నారని తెలిపారు. హత్యాయత్నానికి పూనుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కావలిలో ప్రశాంత వాతావరణ నెలకొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టపర్తి వాసు, తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్ దావులూరు దేవకుమార్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మహేంద్ర యాదవ్, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విటల్, బీజేపీ జిల్లా నాయకులు బెల్లంకొండ మాల్యాద్రి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాలతో హత్యలు చేయడం సాధ్యమా!

ఒక సామాన్య వ్యక్తిలను అక్రమ కేసులో ఇరిగించడం న్యాయమా!

విశాలాంధ్ర-కావలి : ఫోటో గ్రాఫర్‌పై అనవసరంగా హత్యాయత్నం కేసును బనాయించడం శోచనీయమని వైసీపీ నేతలు పేర్కొన్నారు. బుధవారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి కావలి పట్టణ అధ్యక్షులు, కన్నమర్లపూడి నారాయణ జిల్లా వైకాపా వాణిద్య విభాగపు అధ్యక్షులు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు జిల్లా అధికార ప్రతినిధి మాజీ కౌన్సిలర్, నాయబ్ రసూల్ వైకాపా మైనార్టీ సెల్ నాయకులు, రాష్ట్ర తోళ్ళ పరిశ్రమ అభివృద్ధి సమస్త మాజీ డైరెక్టర్ వరుసు మాల్యాద్రి, వైకాపా మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు పి మహేశ్వరి, వైకాపా బోగోలు మండల కన్వీనర్ మద్ది బోయిన రఘు, వైకాపా మత్స్యకార సంఘ నాయకులు శ్రీను, ప్రసంగించారు. నిన్న జలదంకి మైన్స్ అన్నవరం గ్రామంలో ఉన్నటువంటి కావ్య కృష్ణారెడ్డికి సంబంధించినటువంటి మైన్స్‌లో డ్రోన్స్ కెమెరాతో వీడియోలు చిత్రీకరించడానికి వెళ్లినటు వంటి వైకాపా కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి వేణు, వినోద్ అనే ఫోటోగ్రాఫర్‌ను అక్రమంగా హత్యాయత్నం కేసులో ఇరికించడం దారుణమని, వారు వీడియోలు చిత్రీకరించడానికి వెళ్ళింది వాస్తవ మేనని, అక్రమ మైనింగ్‌లు చేస్తున్నటువంటి పరిస్థితుల్లో వారిని స్వయంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పంపించారని వారే స్వయంగా నిన్న ఓ మీడియాకు ఇచ్చినటువంటి డెబిట్ లో తెలియజేశారు, 2009 నుండి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రాజకీయాలు ప్రస్తావన ప్రారంభమైందని అప్పటినుండి వారు రెండు పర్యాయాలు మాజీ ఎమ్మెల్యేగా కావలి పట్టణాన్ని కావలి నియోజకవర్గాన్ని పాలించారని గతంలో ఎన్నడూ లేనటువంటి విష సంస్కృతిని నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిరోజు ఒకటి న్నర సంవత్సరం నుండి అక్రమ కేసులు రౌడీయిజం గుండాయిజంతో కావలి నియోజక ప్రజలు విసిగి వేసారి పోయారని, 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసినటువంటి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఏనాడు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడలేదని 2006లో ఎంపీపీగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసినటువంటి కావ్య కృష్ణారెడ్డి జూన్ 11న అప్పటి ప్రభుత్వంలో ఏ విధమైన కార్యక్రమాలు చేశారో ప్రజలందరికీ గుర్తుందని గతంలో రౌడీయిజం కిడ్నాప్లు చేయడం వారికి పరిపాటేనన్నారు.

వయో వృద్ధులును సంరక్షిద్దాం : మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర-కావలి: సమాజంలో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ సామాజక భాద్యత అని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటి సభ్యులు యం.మాల కొండ రెడ్డి కోరారు.బుధవారం జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన భాద్యత మన పై ఉందన్నారు. వృద్ధుల పోషణ, సంరక్షణ కొరకు 2007 లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. వృద్ధులును నిర్లక్ష్యం చేసి నిరాదరణకు గురి చేస్తే వారికి మూడు నెలలు జైలు లేదా ఐదు వేలు రూపాయలు జరిమానా విదిస్తారని తెలిపారు. నిరాదరణకు గురి ఐన వృద్ధులు లోక్ అదాలత్ ద్వారా ఉచ్చిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు పొంది రక్షణ పొందాలని కోరారు. బిడ్డలు తల్లిదండ్రులును వృద్ధులు ను గౌరవించి ఆదరించాలని కోరారు .

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్ అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: మహీంద్ర టవర్స్, పి.కె. కుర్నే చౌక్, వర్లి, ముంబయి, మహారాష్ట్ర-400 018

CIN - U65922MH2007PLC169791

మేము 20-11-2025 వ తేదీ నుండి ఈ క్రింద తెలిపిన బ్రాంచీలు మెర్జి కాబోవుచున్నవని తెలియజేయుచున్నాము

మూసివేయు & మెర్జిచేయు బ్రాంచీలు

మూసివేయు బ్రాంచి	మెర్జికాబోయే బ్రాంచి
బుచ్చిరెడ్డిపాలెం : మెయిన్ రోడ్డు, వినాయక గుడి, శేఖర్ రెడ్డి హాస్పిటల్ ఎదురు, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524305	నెల్లూరు : మొదటి అంతస్థు, డి.నెం.16-11-886, అయ్యప్ప గుడి ఫ్లైవర్ బ్రిడ్జి దగ్గర బిల్డింగ్, మాస్టర్ కాలని మినీ బైపాస్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524004
గుంతకల్ : MRHFL, మొదటి అంతస్థు, డి.నెం:18-820/ఎ3, తిలక్‌నగర్ దగ్గర బిల్డింగ్ 60 అడుగుల రోడ్, గుంతకల్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515801	అనంతపూర్ : మొదటి అంతస్థు, సర్వే నెం.94/2, ప్లాట్ నెం.17, 18, 19, పంపేట డివిజన్, యం.జి.బి మొబైల్స్ బళ్ళారి రోడ్, మసీదు ఎదురు, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515004

పైన సూచించిన తేదీ తర్వాత పైన తెలిపిన 2 బ్రాంచీల కార్యకలాపములు నిలిపి వేయటమైనది ఖాతాదారులు అందరకి తెలియజేయునది ఏమనగా అన్ని సదుపాయములు అనగా లోన్, ఇయంఐ చెల్లింపులు మొ॥ వాటి కొరకు పై తెలుపబడిన మెర్జిచేయబడిన బ్రాంచిల యందు సంప్రదించగలరు.

తేది: 21-08-2025 అధీకృత అధికారి, మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-కందుకూరు : టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు నందు డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 20వ తారీకు నుంచి 26వ తారీకు వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. తమ కళాశాలలో స్వయం ప్రతిపత్తి విధానం కొనసాగుతుందని, విద్యార్థినీ విద్యార్థులకు అనేక నైపుణ్యాలు అందిస్తామని మరియు అన్ని రకాల ప్రభుత్వ స్కాలర్షిప్ విద్యార్థులకి అందుతాయని, ఉపాధి అవకాశాలు, క్రీడలు మరియు ఉన్నత విద్యా అవకాశాలు తమ కళాశాల ప్రత్యేకతలని రవికుమార్ తెలియజేశారు. తమ కళాశాలలో బిఎ అర్థశాస్త్రం,స్పెషల్ ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్ లలో ఆనర్స్ గ్రూపులు, బీఎస్సీ మాథ్స్, ఫిజిక్స్, బోటనీ, కెమిస్ట్రీ ఆనర్స్ గ్రూపులు, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు బీకాం బ్యాంకింగ్ ఫైనాన్స్ అండ్ ఇన్సూరెన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.ఈ విద్యా సంవత్సరం నుంచి ఈ బ్యాంకింగ్ ఫైనాన్స్ అండ్ ఇన్సూరెన్స్ కోర్స్ ని కొత్తగా ప్రవేశపెడుతున్నట్లు, ఈ కోర్సులో అనేక ఉపాధి అవకాశాలు ఉండే విధంగా సిలబస్ రూపొందించినట్లు, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ యొక్క సౌజన్యంతో ఈ కోర్సును ప్రత్యేకంగా ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ ఉపాధి కోర్సులో చేరిన వారికి కూడా మిగతా కోర్సులకు ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ వర్తిస్తుందని తెలియజేశారు. కందుకూరు మరియు పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అక్షరాంధ్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్షరాలను కార్యక్రమాన్ని కిందిస్థాయిలో విజయవంతం చేయాలని ఎంపీడీవో నాగమణి తెలిపారు. బుధవారం అక్షరాంధ్ర అవగాహన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో నిరక్షరాశులు 2 900మంది ఉన్నారని వారందరిని ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు , వివో ఏలు వాలంటీర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, పదవ తరగతి పైన చదువుకున్న విద్యావంతులు నిరక్షరాశులను ఒకరిని దత్తత తీసుకుని వారికి విద్యా బోధన చేయించి వారిని అక్షరాస్యులుగా మార్చాల్సిన అవసరం ఉందని అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ రాజశేఖర్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రాష్ట్రాన్ని విద్యావంతులు కాదు చేయాలన్న లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హేమ సుందర్, ఎంఆర్ఈజిఎస్ అధికారి మధు. మండల పరిషత్ పరిపాలనాధికారి శివ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు. డిఐడీఓ రాంబాబు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : సచివాలయం సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కందుకూరు డిఐడీఓ రాంబాబు అన్నారు. బుధవారం మండలం లోని కళవల్లగ్రామం ఎంపిడిఓ నరేంద్ర దేవ్ తో కలిసి సచివాలయం ను తనిఖీ చేశారు. సోమవారం కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు కళవల్ల సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు సచివాలయం సిబ్బంది ఒక్కరు తప్ప మిగతా సిబ్బంది సచివాలయం లో విడుదలలో లేకపోవడంతో నెల్లూరు జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే పిర్యాదు చేశారు ఈ నేపథ్యంలో కందుకూరు డిఐడీఓ డి.రాంబాబు ఎంపిడిఓ నరేంద్ర దేవ్ తో కలిసి సోమవారం విచారణ చేపట్టారు. సంబంధిత సిబ్బంది దగ్గర సంజాయిషీలు తీసుకున్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరినీ క్షమించేది లేదనీ అన్నారు.సిబ్బంది సంజాయిషీలపై తన నివేదికను జిల్లా అధికారులకు పంపుతామని, వారి నిర్ణయం మేరకు చర్యలు తప్పవు అని తెలిపారు.

వికలాంగుల పెన్షన్ వెంటనే పునరుద్ధరించాలి

వైసీపీ నేత బద్దిపూడి ప్రభాకర్ రావు డిమాండ్

విశాలాంధ్ర- కందుకూరు : కూటమి సర్కారు తొలగిస్తున్న పెన్షన్ వెంటనే పునరుద్దించాలని, దివ్యాంగులను టార్గెట్టు చేసి ఎడాపెడా పెన్షన్ లను తొలగించడం సరైనపద్ధతి కాదని కందుకూరు నియోజకవర్గం వైయస్సార్సీపి వికలాంగుల విభాగం అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. సదరం సర్టిఫికెట్లు గతంలో ప్రభుత్వ వైద్యులే పరీక్షలు చేసి వైకల్యాన్ని నిర్ధారిస్తూ ధ్రువీకరించి సర్టిఫికెట్లు మంజూరు చేస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం కోతలు పెట్టి పర్సంటేజ్ నీ తగ్గించి పెన్షన్ లను తగ్గించుకునే ప్రయత్నం చేస్తుంది. వైయస్ జగన్ రాష్ట్రంలో ప్రతి వికలాంగుడికి పెన్షన్ ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపగా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే లక్షల మందికి పెన్షన్ తొలగించి వారిని ఆవేదనకు గురి చేశారు. కూటమి ప్రభుత్వం సామాజిక పెన్షన్స్ తొలగించాలని టార్గెట్ పెట్టుకొని దానిలో భాగంగా వికలాంగుల వైకల్యం శాతాన్ని తగ్గించి పింఛనలకు అనర్హులంటూ వికలాంగు లకు, లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసి పింఛన్లు తీసి వేస్తున్నారు.అర్హులైన పింఛను దారులకు కూడా నోటీసులు ఇచ్చి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పడంతో వికలాంగులు ఆవేదనతో తల్లడిల్లి పోతున్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం వికలాంగుల పట్ల మానవత్వాన్ని ప్రదర్శించి తొలగించిన విక లాంగుల పెన్షన్లను పునర్ధించాలని డిమాండ్ చేస్తున్నారు. పెన్షన్లు తొలగించిన దివ్యాంగులు అప్పీల్ చేసుకోవాలని ప్రభుత్వ కార్యాల యాలు చుట్టూ, సదరం క్యాంపులు చుట్టూ వికలాంగులను పలు మార్లు తిప్పి వారిని నానా ఇబ్బందులకు గురి చేయటం సరైనది కాదని కందుకూరు నియోజకవర్గం వైయస్సార్సీపి వికలాంగుల విభాగం అధ్యక్షులు ప్రభాకర్ రావు విమర్శించారు.

మాజీ మంత్రిని కలిసిన కడివేటి,ముంగర

విశాలాంధ్ర -మనుబోలు : మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ను విజయవాడలో మనుబోలు వైకాపా నాయకులు కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, ముంగర రవీందర్ రెడ్డి బుధవారం కలిశారు. కాకాని విడుదలైన సందర్భంగా ఆయన ప్రతి నాయకులను మనస్ఫూర్తిగా పలకరించారు. మునుపటి ఉత్సాహం సంతోషంతో ఆయన ప్రతి కార్యకర్తను పలకరించారని తెలిపారు. కార్యకర్తలు అభిమానులు ఎవరు అధైర్య పడవద్దని రాబోయే రోజులు తమవేనని ధైర్యం చెప్పారు. అదేవిధంగా మనుబోలు మండల రాజకీయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మునుపటి లాగానే ఏం చంద్రా, ఏం రవి అని పిలవడం గమనార్హం. ఏది ఏమైనా కాకాని జైలు నుండి విడుదల రావడం వైకాపా శ్రేణులు నూతన ఉత్సాహం కలిగించింది.

ట్రాక్టర్ బోల్తా.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని చీపి నాపి నుండి చింతలత్మకూరు గ్రామం వచ్చే మార్గమధ్యన మలుపు వద్ద ఆర్టిసి బస్సు ఎదురు రావడంతో ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆత్మకూరు నుండి నిమ్మ చెట్లకు ఎరువుని తీసుకు వెళ్తున్న ట్రాక్టర్ బస్సు ఎదురు రావడంతో ట్రాక్టర్ బోల్తా పడింది డ్రైవర్ భయాందోళనలకు గురై డ్రైవర్ ట్రాక్టర్ అక్కడే వదిలి వెళ్ళిపోయాడు.

కాకాణిని కలిసిన జట్ల కొండూరు ఉపసర్పంచ్

విశాలాంధ్ర -మనుబోలు: మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నని తాడేపల్లిలో కలిసిన ఆవుల బ్రదర్స్, ఆవుల తులసీ రామ్ యాదవ్ సోషల్ మీడియా రాష్ట్ర ఉప కార్యదర్శి, ఆవుల జగదీష్ యాదవ్ బుధవారం విజయవాడలో కలిశారు.అధికారం వున్న లేకపోయిన ఎపుడు కాకాణికి తోడుగ, సైనికులుగా ఉంటామన్నారు. సర్వేపల్లి నియోజక వర్గం లో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్ననలు పొందిన కాకాణిని 2029 ఎలక్షన్‌లో అత్యధిక మెజారిటీతో గెలుపొంది మరల మంత్రి అవుతారన్నారు. కాకాణికి వారి కుటుంబానికి వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎపుడు వుంటాయన్నారు. ఎప్పుడు ఎలక్షన్ జరిగిన జట్లకొండూరు పంచాయతీ అత్యధిక మెజారిటీ తీసుకుని వచ్చి కాకాణికి బహుమతిగా ఇస్తామన్నారు.

మధ్యాహ్న భోజనానికి దాతల సహకారం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల, దాతల సహకారంతో విద్యార్థులకి అందిస్తున్న మధ్యాహ్న భోజనానికి టిడిపి పట్టణాధ్యక్షులు ఏదోటి కోటి నాయుడు రూ.10,000 విలువ చేసే వంట సామాగ్రిని అందజేశారు. రేవూరు రామ చంద్రయ్య మేనల్లుడైన శ్రీ పురం రాజేష్ నాలుగు బస్తాల బియ్యం, పూర్వ విద్యార్థి రేవూరు సుధాకర్ భోజనానికి అవసరమయ్యే ప్లేట్లను విద్యార్దులకు అందజేశారు. ఈ సంద్బర్భంగా దాతల సహకారాన్ని కొనియాడుతూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.హనుంతయ్య దాతలకు కతజ్ఞతలు తెలియజేశారు.

కొండి కందుకూరులో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-కందుకూరు: కొండి కందుకూరు గ్రామంలో పోలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక రైతు సేవాకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ది పొందని రైతులు తగు ఆధారాలతో ఆర్ఎస్‌కేలో ఫిర్యాదు నమోదు చేసుకొని లబ్ది పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరిశెట్టివారిపాలెం సర్పంచ్ ముప్పా శ్రీను రైతులకు సకాలంలో ఎరువులు, రాయితీ పై యంత్ర పరికరాలు అదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఎఎ శిరీష రైతులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక..చల్లా రఘురామి రెడ్డి

విశాలాంధ్ర -కలువాయి : ఈనెల 21న గురువారం ఉదయం 9:30 గంటలకు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మండల కేంద్రమైన కలువాయి లోని ఉమామహేశ్వరి కళ్యాణ మండపంలో జరుగునున్న ప్రాథమిక సహకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకర కార్యక్రమానికి వస్తున్నట్లు టిడిపి నాయకులు చల్లా రఘురామిరెడ్డి బుధవారం తెలిపారు ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

మలేరియా,డెంగ్యూ నివారణ దినోత్సవ మాసోత్సవం ర్యాలీ

విశాలాంధ్ర-కలువాయి: ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా బుధవారం డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ ఎన ఫిలస్ దోమ వల్ల మలేరియా, డెంగ్యూ వస్తుందని స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆడదోమ వల్ల మలేరియా డెంగ్యూ వస్తుందని కనుగొన్న శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్నీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బాలకొండయ్య ,ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, స్టాఫ్ నర్సు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దోమల నివారణతోనే మలేరియాకు అడ్డుకట్ట

విశాలాంధ్ర -రాపూరు : ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మండలం లోని రాపూరు లోకేట్ పిఏసి, వేపినాపి పిహెచ్‌సి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం ఆగస్టు 20 న ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకుంటామ న్నారు. అనంతరం ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండలం సబ్ యూనిట్ ఆఫీసర్ జై వెంకటేశ్వరరావు, వేపినాపి పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ ప్రమీల రాజకుమారి,డాక్టర్ సూర్య ధర్మేంద్ర, భాను, సుదర్శనమ్మ, వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

పల్లం రెడ్డిని అభినందించిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర-ముత్తుకూరు : కృష్ణపట్నం సొసైటీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన టిడిపి మాజీ మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి నీ వెంకటాచలం బిజెపి అధ్యక్షులు ఆసనాపురం శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఆరని మల్లికార్జున రెడ్డి, యశ్వంత్ బుధవారం పంటపాలెంలోని పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి నివాసంలో శాలువా కప్పి ఆయన అభినందించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఒకే పార్టీలో ఉన్నాడన్నారు. అలాగే గతంలో కూడా కృష్ణపట్నం సొసైటీ డైరెక్టర్ గా, వైస్ ప్రెసిడెంట్ గా కూడా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. దీంతో సొసైటీ నిర్వహణపై ఆయనకు పూర్తి స్థాయి పట్టు ఉందని, అలాగే రైతులకు కూడా ఆయన అందుబాటులో ఉండే వ్యక్తి అని వారు తెలిపారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సొసైటీ అధ్యక్షులుగా బాధ్యత కలిగిన పల్లం రెడ్డిని నియమించడం తమకెంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లలో ప్రమాణాలను పాటించండి - కమిషనర్ వై.ఓ .నందన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో సూచించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ క్యాంటీన్ నిర్వాహకులను ఆదేశించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం అన్న క్యాంటీన్ ను కమిషనర్ బుధవారం సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యత, ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లలో చల్లటి, సురక్షిత తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, టోకెన్ విధానం ద్వారా మాత్రమే ప్రజలకు ఆహారాన్ని అందించాలని క్యాంటీన్ నిర్వహకులకు సూచించారు. నిర్దేశించిన మోతాదు నాణ్యమైన ఆహారం అందించాలని, క్యాంటీన్ ప్రాంగణాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆహారం ప్లేట్లు, ఇతర వంట సామాగ్రిని క్రమం తప్పకుండా పరిశుభ్రంగా ఉంచుకొని, విచ్చేసే ప్రజలతో సాదరంగా మెలగాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు క్యాంటీన్ కు విచ్చేసి ఆహారం స్వీకరిస్తున్న వారి సంఖ్య, సరఫరా చేస్తున్న ఆహారం మోతాదు, తదితర వివరాలను ఎప్పటికప్పుడు క్యాంటీన్ల వారీగా నివేదిక అందించాలని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.అనంతరం స్థానిక పరమేశ్వరి నగర్ ప్రాంతం ప్రధాన మార్గంలోని చికెన్ షాపులను కమిషనర్ తనిఖీ చేసి నిర్దేశించిన ప్రమాణాలను ఉల్లంఘించిన కారణంగా షాపులకు జరిమానాలు విధించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్య ధోరణి పునరావృతమైతే దుకాణాలను మూసివేస్తామని కమిషనర్ వారిని హెచ్చరించారు.

భూసార పరీక్షలు ఆధారంగా రసాయన ఎరువులు వాడాలి

జట్ల కొండూరు, చెర్లోపల్లిలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలు మండలంలోని జట్లకొండూరు, చెర్లోపల్లి గ్రామాల్లో పోలం పిస్తుంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో ప్రధానంగా భూసార పరీక్షలు ఆధారంగా రసాయన ఎరువులు వాడాలని మట్టి పరీక్ష శాంపిల్స్ గురించి రైతులకు వివరించారు అలాగే పచ్చి రొట్టి పంటలను సాగు చేయాలని రైతులుకు తెలియజేయడం జరిగింది. అలాగే ఈ రెండు కూడా వరి నాటిన 25 రోజులు పైన వాడినట్లయితే వెయ్యి రూపాయలకు కావలసిన నత్రజని ఉంది అధిక దిగుబడి వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు అమీర్, సిహెచ్ శ్రీదేవి, ఎస్.కె షాజియా రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంఎల్‌సి మేరిగ నివాసానికి సజ్జల రాక

విశాలాంధ్ర - రాపూరు : ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తండ్రి ఆనందరావు ఇటీవల కాలం చేయడంతో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌ను పరామర్శిం చేందుకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జలరామ కృష్ణ రెడ్డి,వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పాప కన్ను మధుసూదన్ రెడ్డి గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రాపూరు పట్టణంలోని లక్ష్మీపురంలోని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ నివాసంలో ఆయనను పరామర్శిస్తారు.కావున రాపూరు మండలం లోని వైసీపీనాయకులు, కార్యకర్తలు రావలయునని వైఎస్ఆర్ సిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దందోలు లక్ష్మీ నారాయ ణరెడ్డి, రాపూరు మండలం వైఎస్ఆర్ సిపి కన్వీనర్ బొడ్డు మధుసూద న్ రెడ్డి,వాలేంటర్ వింగ్ వేంకటగిరి నియోజకవర్గ అధ్యక్షులు దుగ్గిరెడ్డి నరసింహ రెడ్డి పిలుపు నిచ్చారు.

దోమలతోనే సకల వ్యాధులు సంక్రమిస్తాయి : డాక్టర్ హీన

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు : తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ హీన మాట్లాడుతూ దోమల వల్ల అన్ని రకాల వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు.దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని చెప్పారు.మహాలక్ష్మి పురం లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దోమలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సాయి ప్రసాద్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉమర్ ,ఆరోగ్య పరిరక్షణ రమేష్, హెచ్ పి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ మంగళవారం.. ప్రత్యేక పూజలు, భజనలు

విశాలాంధ్ర-మనుబోలు : కోదండ రాంపురం గమ్మళ్ళ పాళ్లెంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వద్ద శ్రావణ మంగళవారం రాత్రి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా పెద్ది వెంకయ్య, రమణమ్మ వారి కుమారుడు పెద్ది సుధాకర్, కోడలు సౌజన్య, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

కాకాని అవినీతి చేయలేదని చెప్పడం విచారకరం : జనసేన నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు

విశాలాంధ్ర-ముత్తుకూరు : మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అధికారులు విచారణ జరిపి, కోర్టు రిమాండ్ విధించి ప్రస్తుతం తరతలతో కూడిన బెయిల్ పై విడుదల చేసిన తర్వాత తాను అవినీతి అక్రమాలకు పాల్పడలేదని తనపై అక్రమంగా కేసులు బనాయించారని మీడియా ముందు చెప్పడం విచారకరమని జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. బుధవారం జనసేన సర్వేపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతవైసిపి పాలనలో మంత్రి పదవి అడ్డం పెట్టుకొని అవినీతి అక్రమాలకు అడ్డు లేకుండా గనులను, గ్రామాల్ని ,భూములను అక్రమంగా దోచుకున్న అవినీతిపరుడైనటువంటి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జైలు నుంచి కండిషన్ బెల్ తో విడుదలవడం జరిగిందన్నారు.గోవర్ధన్ రెడ్డి మీరు మీడియా ముందుకు వచ్చి నేను అవినీతి చేయలేదు ,నా మీద తప్పుడు కేసులు పెట్టారు అని మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కల్తీలిక్కర్ సరఫరా చేసి, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా అని తెలిపారు. వరదాపురంలో అక్రమ మైనింగ్ చేసింది వాస్తవం కాదా, కోట్ల రూపాయలు విలువచేసే గ్రావెల్ కొల్లగొట్టింది వాస్తవం కాదా? పేద ప్రజల భూములను ఆక్రమంగా అమ్ముకున్నది వాస్తవం కాదా, ఒక కర్ర అడ్డం పెట్టి కోట్ల రూపాయలు వసూలు చేసింది వాస్తవం కాదా అని అన్నా రు.నువ్వు చేసిన అవినీతి అక్రమాలకు ఆనవాళ్లు ఉన్నాయి కాబట్టి కూటమి ప్రభుత్వం నిన్ను జైలుకు పంపించింది. అయినా సరే నీకు ఇంకా సిగ్గు శరం లేకుండా మీడియా ముందుకు వచ్చి నువ్వేదో సత్య హరిశ్చంద్రుడు లాగా బూటకపు మాటలు మాట్లాడుతున్నావని అన్నారు.నీకు ఇచ్చిన బెయిల్ రెండు తెలుగు రాష్ట్రాలని వదిలిపెట్టి ఎక్కడికి వెళ్ళకూడదు. నీ కేసుల గురించి మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడకూడదు .నువ్వు నెల్లూరు జిల్లాలోకి రాకూడదు అర్థమైందా అని తెలిపారు.నువ్వు అవినీతి చేయకపోతే 50 రోజులు పాటు తప్పించుకొని కేరళలో మసాజ్ సెంటర్లో ఎలా దొరికావు అని అన్నారు.నిన్ను చూస్తే నువ్వు జైలుకు పోయి వచ్చినట్లు లేదు.విదేశీ పర్యటన చేసి మంచి మసాజ్ సెంటర్లు తిరిగి బాగా మేకప్ చేయించుకొని వచ్చినట్టు ఉన్నావన్నరు. ఎమ్మెల్యే అయినా జడ్పీ చైర్మన్ అయినా, మంత్రి అయినా సీఎం, అయినా పీఎం అయినా అవినీతి చేస్తే చేసిన అవినీతికి శిక్షఅనుభవించవలసిందే. ఈ విషయం నీకు తెలిసినట్టు లేదు తెలుసుకో అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి. డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, సంధూరి శ్రీహరి, పొట్లూరి సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.